తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
శనివారం
21 మార్చి 2026
పేజీలు : 8

Follow :

## సర్పంచుల ఫోరం అధ్యక్ష ఎన్నికల్లో

# త్రిముఖ పోరు

### మండల కేంద్రం నల్గొండ పరిధిలో ఉన్నా అధ్యక్ష పదవిపై మూడు నియోజకవర్గాల పట్టు




**మడుగులపల్లి, మార్చి 20 (జనంసాక్షి):** మడుగులపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్ష ఎన్నికలు ప్రస్తుతం తీవ్ర ఉత్కంఠకు దారితీస్తున్నాయి. ఈ మండలం భౌగోళికంగా నల్గొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ అనే మూడు అసెంబ్లీ నియోజకవర్గాల కలయికతో ఏర్పడటమే ఈ రాజకీయ అనిశ్చితికి ప్రధాన కారణమైంది.నల్గొండ పరిధిలో మండల కేంద్రం

మడుగులపల్లి మండల కేంద్రం ప్రధానంగా నల్గొండ నియోజకవర్గ పరిధిలోకి వస్తుంది. ఈ నేపథ్యంలో మండల కేంద్రం మా నియోజకవర్గంలో ఉంది కాబట్టి, అధ్యక్ష పదవి మాకే దక్కాలి అని నల్గొండ నియోజకవర్గ సర్పంచులు బలంగా వాదిస్తున్నారు. మరోవైపు, మండలంలోని మెజారిటీ గ్రామాలు రాజకీయ ప్రాధాన్యతను బట్టి మిర్యాలగూడ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల సర్పంచులు సైతం ఈసారి అధ్యక్ష పీఠాన్ని వదిలే ప్రసక్తే లేదని పట్టుబడుతున్నారు.

త్రిముఖ పోటీతో సాధారణంగా ఒక నియోజకవర్గంలో ఉండే మండలాల్లో ఎన్నికలు ఏకగ్రీవంగా సాగుతుంటాయి. కానీ ఇక్కడ మూడు నియోజకవర్గాల ప్రయోజనాలు ముడిపడి ఉండటంతో ఏకాభిప్రాయం కుదరడం లేదు. నల్గొండ నియోజకవర్గ సర్పంచ్ మండల కేంద్రం హోదాలో తమకే ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నారు. మిర్యాలగూడ, సాగర్ నియోజకవర్గాల సర్పంచులు తమ పరిధిలోని పంచాయతీల బలాన్ని చూపిస్తూ అధ్యక్ష పదవి కోసం వ్యూహాలు రచిస్తున్నారు.

ఈ త్రిముఖ పోటీ కేవలం సర్పంచుల మధ్యనే కాకుండా, ఆయా నియోజకవర్గాల రాజకీయ నాయకుల మధ్య పరువు కోసం సాగే పోరాటంగా మారింది. సర్పంచుల ఫోరం అధ్యక్షతన త్వరలోనే జరగనున్న ఈ ఎన్నికల్లో ఏ నియోజకవర్గ అభ్యర్థి గెలుపొందుతారోనని మండలం మొత్తం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఈ విలక్షణమైన మండల రాజకీయ సమీకరణాల్లో చివరకు విజయం ఎవరిని వరిస్తుందో వేచి చూడాలి.

## ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చిన బడ్జెట్

### మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ప్రశంసలు



**భువనగిరి టౌన్, మార్చి 20 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర 2026?2027 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రజా సంక్షేమానికి అద్దం పట్టే విధంగా రూపొందించబడిందని భువనగిరి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నేత బర్రె జహంగీర్ పేర్కొన్నారు. రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ ప్రజా రంజకంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. శాసనమండలిలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కూడా ఈ బడ్జెట్‌ను సమర్థవంతంగా ప్రవేశపెట్టారని తెలిపారు. విద్య, వైద్య రంగాలతో పాటు వ్యవసాయం, పంచాయతీరాజ్ వ్యవస్థలకు ప్రాధాన్యత ఇస్తూ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే "రాజీవ్ యువ వికాసం" కార్యక్రమానికి గణనీయమైన నిధులు కేటాయించడం ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనమని జహంగీర్ పేర్కొన్నారు. ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు మైనార్టీ వర్గాలకు చరిత్రలో ఎన్నడూ లేనంతగా నిధులు కేటాయించడం ఈ బడ్జెట్ ప్రత్యేకతగా నిలిచిందన్నారు. దళిత బహుజనులు, మైనార్టీల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ఆ దిశగా ఈ బడ్జెట్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన కొనియాడారు. ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన ప్రశంసించారు.

## తెలంగాణ గద్దర్ అవార్డ్స్‌లో 'యూనిటీ'కు గౌరవం

### కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాన్ని ప్రపంచానికి పరిచయం చేయడం గర్వకారణం

### దర్శకుడు విజయ్ కుమార్ బడుగు



**భూదాన్ పోచంపల్లి, మార్చి 20 (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ 2025లో యూనిటీ ది మాన్ ఆఫ్ సోషల్ జస్టిస్ డాక్యుమెంటరీ ఉత్తమ చిత్రంగా ఎంపికైంది. భూదాన్ పోచంపల్లి చెందిన దర్శకుడు విజయ్ కుమార్ బడుగు ఈ అవార్డును అందుకున్నారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు, టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు పురస్కారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ బడుగు మాట్లాడుతూ, గద్దర్ పేరుతో లభించిన ఈ గౌరవం తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాన్ని ప్రపంచానికి పరిచయం చేయడం గర్వకారణమని తెలిపారు. ఈ విజయానికి నిర్మాతలు చిరం దాసు శ్రీకాంత్, ధనుంజయ, నటుడు మైమ్ మధు, సాంకేతిక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఈ చిత్రం రాష్ట్ర స్థాయిలోనూ ప్రశంసలు అందుకుంటోంది.

## నేడు రంజాన్ పండుగ ప్రార్థనకు సర్వం సిద్ధం



**హుజూర్ నగర్, (జనంసాక్షి):** పట్టణంలో ఈద్గా, కబ్రస్థాన్ పనులను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, శానిటింగ్ ఇన్స్పెక్టర్ అశోక్ తో ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి జరుగుతున్న ఏర్పాట్ల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండుగ పర్వదినాన ప్రతి సంవత్సరం ఆనవాయితీ గా మున్సిపల్ శాఖ వారి ఆధ్వర్యంలో చేస్తున్న ఏర్పాట్ల పనులను శుక్రవారం పరిశీలించి నేడు రంజాన్ పండగ ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ కు కావాల్సిన ఈద్గా కబ్రిస్తాన్లో పిచ్చి మొక్కలను తొలగించి మొత్తం శుభ్రం చేసి, శానిటేషన్, టెంట్లు,షామియానాలు,వేసవికాలం కావడంతో కూల్ వాటర్ సౌకర్యం మరియు పండగకు వచ్చే అతిధులకు,ప్రజా ప్రతినిధులకు కూర్చోవటానికి కావలసిన ఏర్పాట్లు మొత్తం పూర్తయ్యాయని అలాగే ప్రార్థనలకు వచ్చే ముస్లిం సోదరులకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని పార్కింగ్ నిబంధనలు అందరు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి అజీజ్ పాషా, ఎస్.కె మన్సూర్ అలీ, ఎంఏ అబ్దుల్ మజీద్ భాయ్,ఎస్కే బిక్కన్ సాబ్, నవాబ్ జానీ, సయ్యద్ అష్రఫ్ అలీ,అన్వర్, ఇబ్రహీం భాయ్,ఉద్దండు సాహెబ్, ఫరీద్, దస్తగిరి,బాబా,ఫరీద్ అహ్మద్ సమీర్,జానీ తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య గ్రామర్ స్కూల్‌లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**భూదాన్ పోచంపల్లి, మార్చి 20 (జనం సాక్షి):** మండలంలోని జిబ్లక్ పల్లి గ్రామంలో గల చైతన్య గ్రామర్ స్కూల్‌లో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం, 7వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ ప్రజాప్రతినిధుల వేషధారణలో ఆకట్టుకొని అందరినీ అలరించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ ప్రిన్సిపాల్ భాస్కరాచారి, ఇంచార్జి శ్రవణ్ కుమార్, ఉపాధ్యాయులు జ్యోతి, రుక్మిణి, కళ్యాణి, పద్మ, సుజాత, సరిత, వనిత, మనీష, లావణ్య, లత, సంతోష, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రంజాన్‌కు సమగ్ర ఏర్పాట్లు

### ఈద్గా వద్ద అధికారుల పర్యవేక్షణ



**భువనగిరి టౌన్, మార్చి 20 (జనంసాక్షి)** భువనగిరి పట్టణంలో జరగనున్న ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగను పురస్కరించుకుని ఈద్గా వద్ద నిర్వహిస్తున్న ఏర్పాట్లు పూర్తయ్యాయి. పండుగ సందర్భంగా నమాజ్ నిర్వహణకు అవసరమైన సౌకర్యాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో ఆర్డీవో కృష్ణ రెడ్డి, తహసీల్దార్ జగన్, మున్సిపల్ కమిషనర్ రామలింగం కలిసి ఈద్గా ప్రాంగణాన్ని పరిశీలించారు. ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా అనే విషయాన్ని సమీక్షించి, అవసరమైన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగెళ్లపల్లి శ్రీవాణి, నాయకుడు రవికుమార్ పాల్గొన్నారు. పండుగను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని అధికారులు తెలిపారు.

# జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే “విగ్రహాల ప్రతిష్టాపనకు భూమి పూజ”

❑ దాతలు శీలం శేఖర్ రెడ్డి,ఇటికాల జగన్మోహన్ రెడ్డిని అభినందించిన గుడిపల్లి గ్రామస్తులు

**పి.ఏ.పల్లి/గుడిపల్లి,మార్చి 20(జనంసాక్షి )**
సంఘసంస్కర్తలు మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే మరియు సావిత్రిబాయి పూలే విగ్రహాల ప్రతిష్టాపన కోసం గుడిపల్లి మండలకేంద్రంలో “విగ్రహాల నిర్మాణ కమిటీ” ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. జ్యోతిరావు,సావిత్రిబాయి పూలే విగ్రహాలు ఏర్పాటు చేయడానికి వచ్చిన దాతలు శీలం శేఖర్ రెడ్డి,ఇటికాల జగన్మోహన్ రెడ్డి ని గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గుడిపల్లి గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి,విగ్రహాల దాతలు మాజీ సర్పంచ్ శీలం శేఖర్ రెడ్డి,ఇటికాల జగన్ మోహన్ రెడ్డి,దేవరకొండ మార్కెట్ కమిటి డైరెక్టర్ భూతం సైదులు,మండల పంచాయతీ అధికారి వద్య నవీన్,ఉప సర్పంచ్ అర్వపల్లి శ్రీనయ్య,సముద్రాల పరమేశ,మాజీ సర్పంచ్ మోపూరి ఆంజనేయులు,మాజీ ఎంపీటీసీ చిలుకూరి భద్రయ్య,జిల్లా పరిషత్,ప్రాథమిక పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు చాట్ల వెంకటయ్య,మల్లిఖార్జున్,గ్రామ పెద్దలు నారెడ్డి రవీందర్ రెడ్డి,గోలి రవి,గోలి శ్యామ్,గోలి రవి,గడ్డం కృష్ణారెడ్డి,నిమ్మల నర్సింహా,కమిటి సభ్యులు యర్ర వెంకటేశ్వర్లు,యర్ర శ్రీనయ్య,భూతం సైదులు,కొమ్ము గిరిబాబు,యర్ర విజయ్ కుమార్,భూతం శ్రీను,గోసంగి స్వామి,మదార్ శివ,పాల్వాయి లింగయ్య,యర్ర కొండలు,గడ్డం లక్ష్మారెడ్డి,ఇంజం రమేష్ రెడ్డి,గడ్డం శ్రీనివాస్ రెడ్డి,గడాల విష్ణు,గోలి ఈశ్వర్,మోపూరి కుమార్,గోలి రాంబాబు,బూరుగు శ్రీను,ఓర్సు బొర్రయ్య,నేలపట్ల నర్సింహా తదితరులు పాల్గొన్నారు.








## ఆర్థిక సహాయం అందజేత

**సూర్యాపేట (జనంసాక్షి):**
రంజాన్ పండుగ సందర్భంగా ఆర్ట్స్ అసోసియేషన్ తరుపున కలీం ఆర్ట్స్ వారికి ఆ సంఘ నాయకులు మన్సూర్, ఖాదీర్ ఆధ్వర్యంలో 25 వేల రూపాయల నగదుతో పాటు రంజాన్ తోఫాను ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుడుగుంట్ల గోవర్ధన్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేద ముస్లిం అయినా కలీంకు తమ సంఘం నుండి సహాయం చేయడం అభినందనీయం అన్నారు.తన విధి నిర్వహణలో దెబ్బలు తగిలి ఆర్థిక ఇబ్బందులలో ఉన్న కలీం రంజాన్ పండుగను తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజు, పవన్, శ్రీను, భవాని, సతీష్, మనో, సత్తి తదితరులు పాల్గొన్నారు.

# అంకెల గారడిలా రాష్ట్ర బడ్జెట్

**మాజీ ఎంపీపీ, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, తాటికొండ సీతయ్య**



**తుంగతుర్తి మార్చి 20 (జనంసాక్షి)**
శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడి లా ఉందని మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేసే విధంగా ఉందని మాజీ ఎంపీపీ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య అన్నారు, శుక్రవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలుగా పాలన చేస్తున్న ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంకెల గారడిలా ఉందని. ఆశగా ఎదురు చూస్తున్న వృద్ధులకు. మహిళలకు. వికలాంగులకు. నిరుద్యోగ యువతకు నిరాశే ఎదురైందని అన్నారు, ఆరు గ్యారెంటీలకు వెంటనే చట్టబద్ధత కల్పిస్తామని ప్రజలనుమోసం చేసి గత సంవత్సర బడ్జెట్ కన్నా 6వేలకోట్లు తగ్గించడం అంటే అన్నివర్గాల ప్రజలను మోసం చేసినట్లేనని అన్నారు . మొత్తం బడ్జెట్ గత బడ్జెట్ కన్నా 20వేల కోట్ల రూపాయలు ఎక్కువ చేసి ఆరు గ్యారెటీల కు 6వేలకోట్లు తక్కువ కేటాయించడమంటే ఇంకా వాటిలో కోతలు పెడతారా అని అన్నారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. రాజీవ్ యువశక్తి లాంటి పథకాలు ఇస్తామని చెప్పిన మాటలు నిటి మూటలేనా అని ఎద్దేవా చేశారు. ఇలాంటి మోసపూరిత బడ్జెట్ ప్రవేశపెట్టి ప్రజలను మాయ చేసి మారేడు కాయలు చేసే విధంగా ఉందన్నారు, కాంగ్రెస్ పార్టీ కి రానున్న స్థానిక ఎన్నికల్లో తగిన గుణ పాఠం చెప్పాలని అన్నారు. ఈ సమావేశంలోజిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ మండల నాయకులు తునికి సాయిలు. గోపగాని రమేష్. చింత కంట భాస్కర్ గోపగాని వెంకన్న పాల్గొన్నారు.

# శ్రీరామ నామ స్మరణతో మారుమోగిన గుర్రంపోడు మండలం

## మోసంగిలో ఆలయ నిర్మాణానికి శ్రీకారం

### భక్తి శ్రద్ధల మధ్య శ్రీరామ నామ స్మరణతో మారుమోగిన మోసంగి గ్రామం!

**గుర్రంపోడు: మార్చి 20 (జనంసాక్షి)**
నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం పరిధిలోని మోసంగి గ్రామంలో ఈరోజు ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ రామాలయ నిర్మాణానికి ఈరోజు అత్యంత వైభవంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ పిల్లి ఉమారాణి – అభినయ్, ఆలయ నిర్మాణ కమిటీ ఛైర్మన్ నకరబోయిన సత్తయ్య, మరియు ప్రముఖ నాయకులు వెనపల్లి లక్ష్మణరావు, విచ్చేశారు. శాస్త్రోక్తంగా జరిగిన పూజా కార్యక్రమాల్లో వీరు పాల్గొని, ఆలయ నిర్మాణానికి తొలి అడుగు వేశారు.గ్రామంలో సరైన ఆలయం లేక గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను, వారి బాధలను మనసులో ఉంచుకుని, భక్తులందరి సహకారంతో ఈ మహత్కార్యానికి శ్రీకారం చుట్టారు. ఈ పిలుపు అందుకుని వందలాది మంది గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతు సహకారాన్ని ప్రకటించడం విశేషం.రాముడి ఆశీస్సులతో, గ్రామ ప్రజలందరి ఐక్యమత్యంతో ఈ ఆలయ నిర్మాణం త్వరలోనే పూర్తి చేసి, మోసంగి గ్రామాన్ని ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఆలయ కమిటీ ధీమా వ్యక్తం చేసింది.





# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

పెద్దవూర మార్చి 20 (జనం సాక్షి )
రోడ్డు ప్రమాదంలో లారీ ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పెద్దగూడెం స్టేజి సమీపంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లింగంపల్లి గ్రామానికి చెందిన నడ్డి శివ అనే యువకుడు రాత్రి 8:40 నిమిషాల సమయంలో తన యొక్క మోటార్ సైకిల్ పై పెద్దగూడెం స్టేజి వద్దకు వెళుతుండగా, పెద్దగూడెం స్టేజి సమీపంలోకి వెళ్ళగా నే అదే సమయంలో హాలియా వైపు నుండి పెద్దవూరకు వెళుతున్న లారీ డ్రైవర్ తడకల రాముడు అనే అతను లారీని అతివేగంగా అజాగ్రత్తగా నడిపి శివ యొక్క మోటార్ సైకిల్ ను ఎదురుగా ఢీకొట్టడంతో శివ తలకి తీవ్ర గాయాలయ్యి తీవ్ర రక్తస్రావం కాగా అక్కడికక్కడే మృతి చెందాడని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కమలా నువ్వు హాస్పటల్ కి తరలించామని మృతుడి తండ్రి నడ్డి శంకర్ ఫిర్యాదు మేరకు కేసు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ ఇద్దయ్య తెలిపారు







## గ్రామపంచాయతీ సిబ్బంది మృతి ఆర్థిక సాయం

**రామన్నపేట, మార్చి 20 (జనంసాక్షి):**
మండలంలోని జనంపల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది గట్టు ఎల్లయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ బండ సరోజ అంజిరెడ్డి శుక్రవారం బాధిత స్వగృహానికి వెళ్లి మృతదేహంపై పూలమాల లేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ నక్క యాదయ్య, బండ ఉపేందర్ రెడ్డి,బండ సంతోష్ రెడ్డి,వంగాల చంద్రయ్య, బాబు,కృష్ణ తదితరులు ఉన్నారు.

# ఎయిర్ పిస్టల్ షూటింగ్‌లో ప్రతిభ చూపిన విద్యార్థికి ఉగాది పురస్కారం

**భూదాన్ పోచంపల్లి, మార్చి 20 (జనం సాక్షి):**
పట్టణ కేంద్రంలోని మార్కండేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో త్రివేణి సాహితీ సంఘం, కెవిటి స్పోర్ట్స్ క్లబ్, కల్పనా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం రోజున 28వ ఉగాది ప్రతిభా పురస్కారాల ప్రదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద రావులపల్లి గ్రామానికి చెందిన మాస్టర్ తప్పెట పవన్ కుమార్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ షూటింగ్‌లో ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించినందుకు ఉగాది ప్రతిభా పురస్కారంతో సత్కరించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ ఛైర్మన్ తడక వెంకటేశ్వర్లు హాజరై పవన్ కుమార్‌కు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలలో రాణించి రాష్ట్రానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, ప్రొఫెసర్ మల్లారెడ్డి, తడక యాదగిరి, భారత లవకుమార్, పట్నం కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అందాల నటుడు శోభన్ బాబుకు ఘన నివాళి



**సూర్యాపేట (జనంసాక్షి):** ప్రముఖ సినీ నటులు శోభన్ బాబు వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన చిత్రపటానికి అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త గుండా రమేష్ మాట్లాడుతూ 1959వ వసంతంలో తన నట ప్రస్థానాన్ని ప్రారంభించి సుమారు 220 పైగా చిత్రాలలో నటించి ఆంధ్రుల ఆరాధ్య దైవంగా అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని గుర్తు చేశారు. దైవ బలం మొదటి చిత్రంగా నటుడుగా అరంగేట్రం చేసి నర్తనశాల, వీరాభిమన్యు, తహసీల్దార్ గారి అమ్మాయి, మానవుడు దానవుడు సినిమాలతో అశేష ఆదరణ పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వి.వెంకటేశ్వర్లు, మంచాల శేఖర్, బుద్ధ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు: చింతల చంద్రా రెడ్డి

**హాలియా, మార్చి 20 జనంసాక్షి:**



పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా జరుపుకునే ఈద్‌ఉల్ ఫితర్ పర్వదినాన్ని పురస్కరించుకుని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ నెల ముస్లింలకు అత్యంత పవిత్రమైనది అని, ఈ నెలలో ఉపవాసాలు, ప్రార్థనలు, దానం వంటి సత్కార్యాల ద్వారా ఆధ్యాత్మికతను పెంపొందించుకుంటారని పేర్కొన్నారు. రంజాన్ మాసం మనుషుల్లో నియమ నిష్ఠలు, సహనం, పరస్పర సహకారం, సానుభూతి భావాలను పెంపొందించే పవిత్ర కాలమని తెలిపారు. ఈద్‌ఉల్ ఫితర్ పర్వదినం సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని, సమాజంలో ఐక్యతను బలపరుస్తుందని చెప్పారు. ప్రజలందరూ సుఖశాంతులతో, ఆనందంగా ఈ పర్వదినాన్ని జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, సమాజంలో సామరస్య వాతావరణం నెలకొనాలని కోరుకున్నారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి: సీపీఐ

**సంస్థాన్ నారాయణపురం. మార్చి 20 ( జనంసాక్షి):** వరి పంట వేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగొని గాలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం చిల్లాపురం లచ్చుమ్మ గూడెం గ్రామాలలో వరి పంట వేసి ఎండిపోయిన రైతుల పొలాలను సిపిఐ మండల సమితి నాయకులు మరియు రైతు సంఘం నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది .అనంతరం వ్యవసాయ అధికారి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండుతున్న ఎండలకు భూగర్భ జలాలు అడుగంటి చాలా గ్రామాలలో పొట్ట కొచ్చిన వరి చేను నెర్రెలు వారి ఎండిపోయినదని ఆరుకాలం కష్టపడి పంట చేతికొచ్చే సమయంలో నీరు లేక ఎండిపోవడం మూలంగా రైతులు అప్పు చేసి పెట్టుబడులు పెట్టి అప్పులు తీర్చలేక పెట్టుబడి రాక చాలా మంది ఆర్థికంగా నష్టపోతున్నారని వ్యవసాయ అధికారులు మండలంలోని అన్ని గ్రామాలను క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి ప్రభుత్వానికి ఒక నివేదిక ఇచ్చి నష్టపోయిన రైతులకు ఎకరానికి 40 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు పల్లె మల్లారెడ్డి నల్లవెల్లి ముత్యాలు కొప్పు సుధాకర్ దుబ్బాక కిషన్ రావుల ప్రశాంత్ మారగొని నాగరాజు ఈద మల్లయ్య పాలకూరి లక్ష్మమ్మ ,గండికోట లక్ష్మమ్మ , కొప్పు శివయ్య ,ఎల్లయ్య బొడ్డు లింగయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.



# నాలుగు ఏళ్ల లీకేజీ సమస్యకు ముగింపు

### వేగంగా స్పందించిన కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్

**భువనగిరి టౌన్, మార్చి 20 (జనం సాక్షి)** భువనగిరి పట్టణంలోని 22వ వార్డు పరిధిలో న్యూ రామ్ నగర్‌లో గత నాలుగు సంవత్సరాలుగా కొనసాగుతున్న మున్సిపల్ పైప్‌లైన్ లీకేజీ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. సుతారపు సాయి నివాసం సమీపంలో ఉన్న ఈ లీకేజీ కారణంగా నీరు రోడ్డుమీదకు చేరి, గాదె నర్సింహా ఇంటి ముందు నిలిచిపోవడంతో దోమలు, ఈగలు పెరిగి స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఈ సమస్యపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ పరిష్కారం కానందున, స్థానికులు 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను గుర్తించిన కౌన్సిలర్ వెంటనే స్పందించి, సంబంధిత మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసి తక్షణ చర్యలు చేపట్టించారు. పైప్‌లైన్‌ను తవ్వించి, కొత్త వాల్వ్ అమర్చడం ద్వారా సమస్యను పూర్తిగా నివారించారు.

దీంతో నాలుగేళ్లుగా ఎదుర్కొంటున్న ఇబ్బందుల నుంచి ఉపశమనం పొందిన స్థానికులు కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోళ్ల ప్రవీణ్, స్థానికులు సుతారపు సాయి, అలాగే మున్సిపల్ సిబ్బంది కృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## విపంచి ఫౌండేషన్ ఉగాది పురస్కారం కు ఝాన్సీ రాజిరెడ్డి ఎంపిక

**ఈనెల 23న రవీంద్ర భారతిలో ప్రముఖుల చేతులమీదుగా అందుకోనున్న పురస్కారం**

**తుంగతుర్తి మార్చి 20 (జనంసాక్షి)**



విపంచి ఫౌండేషన్ ఉగాది పురస్కారానికి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాయం ఝాన్సీ రెడ్డి ఎంపికయ్యారు, ఈమె గ్రామీణ గ్రంథాలయాలకు ఆమె చేసిన సేవలకు గుర్తుగా విపంచి ఫౌండేషన్ ప్రతి ఏటా ఇచ్చే ప్రతిష్టాత్మక పురస్కారానికి ఆమె ఎంపికయ్యారు, గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాల అభివృద్ధికి విశేష కృషి చేశారు , గ్రామీణ ప్రజల్లో చదువుపై ఆసక్తి పెంపొందించేందుకు, విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. గ్రామీణ ప్రాంతాగ్రంథాలయాల ఆధునీకరణ, కొత్త పుస్తకాల సేకరణ, పాఠకులకు సౌకర్యాల కల్పన వంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వాతావరణాన్ని మెరుగుపరిచారు. ఈ కృషిని గుర్తించినవిపంచి ఫౌండేషన్ ప్రతి ఏటా ఇచ్చే ప్రతిష్టాత్మక పురస్కారానికి దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాయం ఝాన్సీ రాజిరెడ్డి నీ ప్రత్యేక జూరి కమిటీ ఎంపిక చేసింది. ఈ సందర్భంగా గ్రామస్థులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ, మరింత అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు.

## రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్రాల పంపిణీ

**భూదాన్ పోచంపల్లి, మార్చి 20 (జనంసాక్షి):** మండలంలోని రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలను పంపిణీ చేసింది. మొత్తం రూ.9 లక్షల విలువైన ఐదు రోటవేటర్లు, మూడు గడ్డి కట్టే యంత్రాలు (బేలర్లు) అందజేశారు. రోటవేటర్ ఒక్కటి రూ.1,32,000 కాగా, గడ్డి కట్టే బేలర్ ఒక్కటి రూ.3,00,000గా ఉంది. ఈ యంత్రాలను 50 శాతం సబ్సిడీతో రైతులకు అందజేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. పంపిణీలో భాగంగా భూదాన్ పోచంపల్లిలో 2 రోటవేటర్లు, జిప్లక్‌పల్లి, దోతిగూడెం, ముక్తాపూర్ గ్రామాలకు తలో రోటవేటర్ చొప్పున ఇచ్చారు. గడ్డి కట్టే యంత్రాలను పెద్ద రావులపల్లి, జూలూరు గ్రామాలకు తలోటి కేటాయించారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ ఈఓ శైలజ మాట్లాడుతూ రైతులు ఆధునిక యంత్రాలను వినియోగించి వ్యవసాయంలో ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు దిగుబడులను పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, కౌన్సిలర్లు శ్రీరామ్ మంజుల లింగస్వామి, కొండమడుగు ఎల్లస్వామి, దేవరాయ కుమార్, సర్పంచ్ మోట బాలకృష్ణ, ఉపసర్పంచ్ దాసరి నరసింహ, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు పకీరు యాదిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్ది అంజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గునీగంటి రమేష్ గౌడ్, కొట్టం కరుణాకర్ రెడ్డి, ఫకీరు మల్లారెడ్డి, బండారు ప్రకాష్ రెడ్డి, సామల సుధాకర్ రెడ్డి, ఏఈఓలు నరేష్, ప్రియాంక, స్వప్న, పవిత్రన్, రాజేష్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

**✧ తహశీల్ కార్యాలయంలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కారం చూపాలి ✧ బిజెపి మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్**

**సంస్థాన్ నారాయణపురం. మార్చి 20(జనంసాక్షి ):** అసెంబ్లీ ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి నెరవేర్చని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని,అలాగే మండల రెవెన్యూ అధికారిగా మీ పరిధిలో ఉన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని, బిజెపి సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా సుర్వి రాజు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది, కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదు ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు,కళ్యాణ లక్ష్మి,పేదలకు గృహ నిర్మాణ పథకం,రైతులకు రైతు భరోసా,భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇచ్చి ఇప్పటికీ అమలు చేయడం లేదని అన్నారు, ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు, నారాయణపురం మండలంలోని రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అని అన్నారు. అలాగే వృద్ధాప్య,వితంతు,దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్లు అర్హులైన లబ్ధిదారులకు అందడం లేదు మండలంలో దరఖాస్తులు చేసుకున్న అనేక మంది వృద్ధులు వికలాంగులు మరియు ఒంటరి మహిళలకు ఇప్పటికీ పెన్షన్ మంజూరు కాలేదు దరఖాస్తులను వెంటనే ఆమోదించి వారికి పెన్షన్లు అందించాలని, భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాము,పేదలకు ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల జోక్యం ఉండకూడదని నిష్పక్షపాతంగా లబ్ధిదారులను గుర్తించి ఇల్లు మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ప్రజలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు ఆ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాము, అదేవిధంగా నివాస ఆదాయ,కుల ధృవీకరణ పత్రాల జారీలో తీవ్ర




జాప్యం జరుగుతోంది అనేక ప్రభుత్వ పథకాలకు ఈ పత్రాలే ప్రామాణికం కావడంతో నిర్ణీత సమయంలో ధ్రువీకరణ పత్రాలను జారీ చేసి అర్హులు నష్టపోకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వంగరి రఘు, మండల ప్రధాన కార్యదర్శి, పుట్టపాక ఉపసర్పంచ్ బండమీది కిరణ్,మండల ఉపాధ్యక్షులు,గుజ్జ ఉపసర్పంచ్ వెలిజాల శీను గోధుమ గడ్డ జంగారెడ్డ,గోధుమగడ్డ లింగారెడ్డి,కొర్రతండ గ్రామ వార్డు సభ్యులు కరెంటోత్,శంకర్ గంజి సునీల్, బొడ్డుల సాంబశివరావు, చిలివేరు సతీష్, బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

## అల్ హాజ్ సయ్యద్ నూరోద్దీన్ సహాబ్

**కొండమల్లేపల్లి, మార్చి 20 (జనంసాక్షి):** ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ పండుగ నేడు శనివారం జరుపుకుంటున్న శుభ సందర్భంగా కొండమల్లేపల్లి మండల ప్రజానీకానికి, ముస్లిం సోదరులకు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, అల్ హాజ్ సయ్యద్ నూరుద్దీన్ సహాబ్ ఈద్ ముబారక్ తెలిపారు. రంజాన్ పండుగ సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వ మానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని అన్నారు. అల్లాహ్ దీవెనలతో రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ మానవాళికి సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని అన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని తెలిపారు. మనిషిలోని చెడు భావాలను, అధర్మాన్ని ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని తెలిపారు. రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని ఇది ఇస్లాంలో ఐదు ప్రధాన స్థంబాలలో ఒకటైన ఉపవాస దీక్ష. ముస్లిం సోదరులు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు నిద్ర, ఆహారం, నీరు, సంపాదన ఇతర అనేక విషయాలను త్యజించి కఠోర కఠిన ఉపవాస దీక్షలు చేశారని ఇది కేవలం భౌతిక త్యాగమే కాకుండా, ఆధ్యాత్మిక స్వచ్ఛత, మనోనిబ్బరత, దైవభక్తి, శాంతి, సహనం అనే విలువలను బలోపేతం చేస్తుందన్నారు. పవిత్ర మాసంలో ఖురాన్ పఠనం, తరావీ నమాజ్, దానం జకాత్, సామాజిక సేవా కార్యక్రమాలు ఎక్కువగా నిర్వహించారాని రంజాన్ ముగిసిన అనంతరం ఈద్-ఉల్-ఫితర్ పండుగను ముస్లిం సోదరులు ఎంతో వైభవంగా జరుపుకుంటారన్నారు. రంజాన్ మాసం అనేది శాంతి, ఐక్యత, సామాజిక సౌభ్రాతృత్వం ప్రేరేపించే కాలం అని తెలిపారు. మత సామరస్యం, ప్రేమ, పరస్పర సహకారం వంటి విలువలను రంజాన్ మాసం గుర్తు చేస్తుందన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ పవిత్ర



మాసాన్ని సంప్రదాయబద్ధంగా పాటించారని సమాజంలో శాంతి నెలకొనేలా ప్రార్థనలు నిర్వహిస్తారన్నారు. ఖురాన్ పఠనం, ఉపవాస దీక్షలు, ప్రత్యేక తరావీ ప్రార్థనలు, దానధర్మాలు, మతపరమైన ఆచారాలు పూర్తి చేసుకొని సంతోషంగా ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు శాంతి, ఐక్యత, ఆరోగ్యం, ధనం, మంచి జరగాలని ఆశిస్తూ సమస్త ప్రజానీకానికి పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు అని తెలిపారు.

### ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నేత పాశం గోపాల్ రెడ్డి



**గుర్రంపోడు, మార్చి 20 (జనంసాక్షి):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ముస్లిం సోదరులకు మరియు గుర్రంపోడు మండల ప్రజలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దానగుణానికి మరియు సోదరభావానికి గొప్ప ప్రతీక అని కొనియాడారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలతో, అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని ఆయన ఆకాంక్షించారు. అల్లాహ్ దీవెనలతో ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరు కుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా హిందూ-ముస్లింలు గంగా-జమునా తెహజీబ్ చాటుతూ కలిసిమెలిసి పండుగలను జరుపుకోవడం మన తెలంగాణ సంస్కృతికి నిదర్శనమని ఆయన గుర్తుచేశారు. ముస్లిం సోదరులందరూ ఈ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.



### ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**మునగాల(జనంసాక్షి):** మండల పరిధిలోని కొత్త ముకుందాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు తమదైన శైలిలో పాఠాలు బోధించారు.చిన్నారుల వివిధ వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ కొల్లాపూరి రాములమ్మ, ఉప సర్పంచ్ నర్ర శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండెం వీరస్వామి, ఉపాధ్యాయులు జూకూరి వెంకటేశ్వర్లు,సత్తూరి బిక్షం, శ్రీరాం నాగార్జున,నాగలక్ష్మి, డి.వెంకన్న,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త తెలుగు సంవత్సరంలో అన్ని శుభాలే

**సూర్యాపేట(జనంసాక్షి):** కొత్త తెలుగు సంవత్సరంలో అన్ని శుభాలు కలుగుతాయని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండుతాయని జిల్లా కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర త్రిశక్తి సహిత అయ్యప్ప, ఆంజనేయ స్వామి వారి దేవాలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ కుమార్ శర్మ అన్నారు.గురువారం రాత్రి ఉగాది పర్వదినం శ్రీ పరాభావ నామ సంవత్సరం సందర్భంగా ఆ దేవాలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది దేశంలో గ్రహణాలు లేవని తెలిపారు.పాల ధరలు పెరుగుతాయని అన్నారు.తెల్ల పంటలు, నూనె పంటలు బాగా లాభిస్తాయని అన్నారు. ఆక్వా పరిశ్రమ బాగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.సెప్టెంబర్ తర్వాత దేశంలో కొంత



ఇబ్బందులు తలెత్తిన వాటిని ఎదుర్కొని దేశం అజేయంగా నిలబడుతుందని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు తక్కువని,అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని తెలిపారు.పాలకులు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తారని అన్నారు.ఏడాది రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా పుంజుకుంటుందని అన్నారు. ఈ ఏడాది యమునా నది పుష్కరాలు ఉంటాయని తెలిపారు. సనాతన ధర్మం, ఆధ్యాత్మిక భావం ప్రజల్లో పెరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ చైర్మన్ అనంతుల గణేష్ రామలింగయ్య, అనంతల సూర్యనారాయణ, అనంతుల దుర్గాప్రసాద్,శ్రీను, యుగంధర్, అర్చకులు దుర్గాప్రసాద్ శర్మ, సత్యనారాయణ శర్మ, ఆలయ సిబ్బంది వెంకటేశ్వర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ ల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి






**జనం సాక్షి, మిర్యాలగూడ:** మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని శాసనసభ్యుల బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడలో రంజాన్ పర్వదినాన్నిపురస్కరించుకొని ప్రభుత్వం ముస్లిం లకు అందించే రంజాన్ తోఫా ను ముస్లిం మైనారిటీ నాయకులు, కౌన్సిలర్లతో కలిసి పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్టం లో ప్రజా ప్రభుత్వం మైనారిటీల సంక్షేమంఅనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని, ముస్లిం మహిళల పెళ్లికి షాది ముబారక్ పథకంద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ ఉన్నదని, ఈ సంవత్సరం బడ్జెట్ లో మైనారిటీ ల సంక్షేమం కోసం 3769 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరు సుధా బాలు, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు జావీద్, సలీం, అయ్యుబ్, ముస్లిం మైనారిటీ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది

### కేంద్రీయ విద్యాలయంలో ప్రవేశాల కోసం దరఖాస్తులు

**జనంసాక్షి, మిర్యాలగూడ:** పి ఎమ్ శ్రీ కేంద్రియ విద్యాలయం లో ఈ విద్యాసంవత్సరం ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ నాని ప్రసాద్ అన్నారు. బాలవాటిక -3 లో ప్రవేశాల కొరకు ఏప్రిల్ వరకు, 9 తరగతి కి ఏప్రిల్ 2 నుండి 8 వరకు దరఖాస్తులు చేసుకోవాలని, లేదా సంబంధిత వెబ్ సైట్ లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

### కుక్కడం లో ఘనంగా రంజాన్ తోఫా పంపిణీ: కత్తుల సైదులు



**మాడుగులపల్లి, మార్చి 20 (జనంసాక్షి):** నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల పరిధిలోని కుక్కడం గ్రామంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ప్రభుత్వం తరపున అందజేసే రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం శుక్రవారం స్థానిక మసీదు నందు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాయబ్ తహసీల్దార్ కత్తుల సైదులు, గిర్ధవారి (ఆర్.ఐ) సత్యనారాయణ, స్థానిక సర్పంచ్ ప్రసన్న రాబర్ట్ లు గ్రామంలోని సుమారు 35 మంది ముస్లిం లబ్ధిదారులకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పండుగ వేళ పేద ముస్లిం కుటుంబాలు సంతోషంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కానుకలను అందిస్తోందని తెలిపారు. అందరూ భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎస్కే మస్తాన్ అలీ, మాజీ సర్పంచ్ గోవిందరెడ్డి, నాయకులు రామచంద్ర రెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు. ప్రభుత్వం అధికారులు తమకు అండగా నిలిచినందుకు లబ్ధిదారులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

### సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి



**సూర్యాపేట (జనంసాక్షి):** సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.గురువారం రాత్రి జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజారులో గల శ్రీ వేదాంత భజన మందిరంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు మంత్రమూర్తి శంకరమూర్తి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ సూర్యాపేట పట్టణ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ, స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలన్నారు.పట్టణంలో బొడ్రాయి పునర్ ప్రతిష్ట కొరకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. 74 సంవత్సరాలుగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ.షఫీ ఉల్లా, కౌన్సిలర్లు గండూరి రమేష్, వల్దాస్ లక్ష్మి శ్రీనివాస్, పోలబోయిన నర్సయ్య యాదవ్, వెంపటి సురేష్, మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ కోశాధికారి సోమ అశోక్, మొరిశెట్టి శ్రీనివాస్, వీరవెల్లి రామ్మూర్తి, ప్రధాన అర్చకులు ధరూరి సింగరాచార్యులు,రాఘవాచార్యులు, సోమ సుమన్, రాచకొండ శ్రీనివాస్, శీలా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విశిష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20వ వార్డులో చీరల పంపిణీ

వైరా జనంసాక్షి




మార్చి శుక్రవారం 20న రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరీమణులు పండుగను భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని ఖమ్మం జీవి మాల్ వారి విశిష్ట ఫౌండేషన్ నిర్వాహకులు గుర్రం సీతామహాలక్ష్మి శ్రీనివాస్ అన్నారు వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు నందు లయన్స్ క్లబ్ రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేంద్రరావు అభ్యర్థన మేరకు వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి ఉండు వరలక్ష్మి శ్యాం బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి హాజరైన గుర్రం సీతామహాలక్ష్మి మాట్లాడుతూ జీవి మాల్ వారి శతాబ్ది వేడుకల్లో భాగంగా 50 మంది ముస్లిం సోదరీమణులకు పదివేల రూపాయలు విలువ చేసే చీరలు పంపిణీ చేస్తూ ఆమె మాట్లాడినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైరా మున్సిపాలిటీ చైర్పర్సన్ శ్రీమతి డాక్టర్ కాపా చంద్రకళ మాట్లాడుతూ విశిష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదవారి గురించి ఆలోచించటం వారిని గుర్తించి పండుగ వేళ నూతన వస్త్రాలు ధరించి ఆనందంగా ఉండాలని ఆలోచనతో 20వ వార్డులో సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయమని రంజాన్ మాసము అంటేనే దానధర్మాలకు దాతృత్వాలకు మనకున్న దానిలో ఇతరులకు సహాయం చేయమని అర్థమని ఆమె మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్, రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేంద్రరావు, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, జాల పుల్లారావు మహాలక్ష్మి ఉయ్యూరు రామకృష్ణ వార్డు సభ్యులు తదితరులు పాల్గొని ముస్లిం సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసినారు.

# శ్రీరాంపురం ఎస్టీ కాలనీ గుంపులో సీడీపీవో రేవతి పర్యటన

బూర్గంపహాడ్ మార్చి 20 (జనంసాక్షి)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక పంచాయతీ పరిధిలోని శ్రీరాంపురం ఎస్టీ కాలనీ గుంపులో ఐసీడీఎస్ సీడీపీవో రేవతి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్టీకాలనీ గుంపులో చిన్నారుల ఆరోగ్య పరిస్థితులు, వారికి అందుతున్న సౌకర్యా లను తెలుసుకునేందుకు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. శ్రీరాంపురం కాలనీలో అంగన్వాడీ సెంటర్ ఉండగా ఎస్టీ కాలనీ గుంపులో సెంటర్ లేకపోవడంతో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలంటే రెండు కిలోమీటర్ల దూరం ఉండటంతో అంగన్వాడీ సౌకర్యాలకు నోచుకోలేకపోతున్నారు. ఈ సమస్య తెలుసుకున్న సీడీపీవో సూపర్వైజర్ సక్కుబాయితో కలిసి గుంపులో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని టేక్ హోం రేషన్ పంపిణీ చేశారు. అంతేకాకుండా ఇప్పటికే ఇక్కడ నూతనంగా అంగన్వాడీ కేంద్రం ఏర్పాటుకు ఇప్పటికే రెండు సార్లు ఐటీడీఏ పీవో కు, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఎస్టీ కాలనీ గుంపు పరిధిలో మొత్తం 65 కుటుంబాలు ఉండగా 265 మంది జనాభా ఉన్నారని, గర్భిణులు, బాలింతలు నలుగురు, మూడు నుంచి ఆరేళ్ల పిల్లలు 15 మంది ఉన్నట్లు తెలిపారు. ఎస్టీ కాలనీలో పిల్లలు, గర్భిణులు, బాలింతలకు అందిన సౌకర్యాలను ఎస్టీ కాలనీ గుంపులో అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు సీడీపీవో తెలిపారు. త్వరలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో వారికి సేవలు అందేలా చూస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సులోచన, గర్భిణులు, బాలింతలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మొరంపల్లిబంజర్ పీహెచ్సీలో మెగా హెల్త్ క్యాంప్ విజయవంతం

**బూర్గంపహాడ్ మార్చి 20 (జనంసాక్షి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్మండల పరిధిలోని మోరంపల్లి బంజర్ పీహెచ్సీ ఆవరణలో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంపు విజయవంతమైంది. హెల్త్ క్యాంపు ను సర్పంచ్ బొర్రా సుభద్ర లాంఛనంగా ప్రారంబించగా వైద్యశిబిరంలో సుమారు 413 మందికి వైద్యులు వైద్యపరీక్షలు అందించారు. 93 మంది గర్భిణులు, 34 మంది పంటి సమస్యతో బాధపడేవారికి, 29 మంది చిన్నారులు ఆయా విభాగాల వైద్యులు, 157 మందికి జనరల్ ఫిజిషియన్లతో పూర్తిస్థాయిలో వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్యశిబిరంలో ప్రోగ్రాం ఆఫీసర్ స్పందన, పీహెచ్సీ వైద్యులు పావని, చిన్నపిల్లల వైద్య నిపుణులు ప్రియాంక, జనరల్ మెడిసన్ వైద్యులు స్నేహ తో పాటు వైద్యులు క్రాంతికుమార్, సాగరిక, అమరేందర్ రెడ్డి, రాజేష్ లతో పాటు ప్రత్యేక విభాగాల వైద్యులు, హెచ్ఐవో రవి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# 46వ డివిజన్‌లో ఘనంగా రంజాన్ తోఫా పంపిణీ

## కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ



**ఖమ్మం , మార్చి 20 (జనంసాక్షి)**



ఖమ్మం నగరంలోని 46వ డివిజన్ పరిధిలోని జూబ్లీ పుర, సారధినగర్ ప్రాంతాలలో ముస్లిం కుటుంబాలకు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని తోఫా పంపిణీ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని పేద , మధ్యతరగతి ముస్లిం కుటుంబాలకు అవసరమైన సామాగ్రిని అందజేశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ప్రతి ముస్లిం కుటుంబం రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని కార్పొరేటర్ తెలిపారు. ఈ సందర్భంగా సేమియా ప్యాకెట్లు, చక్కెర, డ్రైఫ్రూట్స్, నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. రంజాన్ పర్వదినం శాంతి, సహనం, సౌహార్దానికి ప్రతీక అని పేర్కొన్న ఆమె, అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసి జీవించడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తూ పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. అలాగే డివిజన్‌లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర ఓబీసీ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, నాయకులు ఎమ్మే రామకృష్ణ, బాల్దె నాగేశ్వరరావు, గోనెల రవిశంకర్, ఎండి మస్తాన్, మీర్జా అజీజుల్లా బేగ్, తుపాకుల మధు, తుల్మా శ్రీనివాస్, రుద్ర సదానందం, చిన్నం నరసయ్య, సెల్వం జ్ఞానేశ్వర్, మీరా సాహెబ్, నజీర్, గోనెల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు

**చింతకాని, (జనంసాక్షి) :**



దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న మాదాసు చంద్రకళ (40) మంగళవారం మృతి చెందారు. మృతురాలి కుటుంబ సభ్యులకు గ్రామపంచాయతీ సర్పంచ్ సమాచారం అందించినప్పటికీ ఎవరూ రాలేదు. దీంతో సర్పంచ్ ఖమ్మానికి చెందిన అన్నం ఫౌండేషన్‌కు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన ఫౌండేషన్ సభ్యులు ఘటనాస్థలానికి చేరుకుని, గ్రామస్తుల సమక్షంలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం డెడ్ బాడీ ఫ్రీజర్‌లో భద్రపరిచారు. బుధవారం మృతదేహాన్ని తెల్లని వస్త్రాలతో కప్పి, పూలమాలలతో అలంకరించి, మేళతాళాల మధ్య బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి దహన సంస్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు. బంధువులు లేకపోయినా? మానవత్వం చాటిన సంఘటనగా ఇది నిలిచింది.

# భద్రాద్రి రాములోరి గుడి అభివృద్ధికి రూ. 300 కోట్లు ప్రకటించిన ప్రభుత్వం

## హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ..



**భద్రాచలం మార్చి 20 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దక్షిణ అయోధ్యగా బాసిల్లుతున్న భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి 300 కోట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా భద్రాచల పట్టణ కాంగ్రెస్ నాయకులు ఒక ప్రకటనలో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో భద్రాచలం అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా టిఆర్ఎస్ నిర్లక్ష్యంగా వ్యవహరించిందని నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రత్యేక చొరవ చూపి వారి కృషితో మాడవీదుల అభివృద్ధి కొరకు 38 కోట్లు, టెంపుల్ అభివృద్ధికి 300 కోట్ల నిధులు భద్రాచలానికి తీసుకొచ్చిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కి కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ ప్రజలు రుణపడి ఉంటారని ఈ సందర్భంగా తెలిపారు. భద్రాచలం నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తూ మంత్రుల దగ్గరకు వెళ్లి భద్రాచల అభివృద్ధికి నిధులు తీసుకురావడానికి ఎంతో కృషి ఎనలేనిదని కొనియాడారు. గత ప్రభుత్వాలు భద్రాచలం తెలంగాణలో ఉన్నదని మర్చిపోయారని, ఈ ప్రభుత్వం ప్రత్యేక చొరవతో నిధులు ఇచ్చి అభివృద్ధికి దోహదపడుతుందని ఈ సందర్భంగా తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడుతూ అభివృద్ధి ధ్యేయంగా సంక్షేమం కోసం పథకాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని శ్రమిస్తున్న ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు కి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. వీరిలో స్థానిక సర్పంచ్ పూనెం కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడగం శ్రీనివాస్, రత్నం, రమాకాంత్, భీమవరపు వెంకటరెడ్డి, చింతిరియాల రవికుమార్, బొంబోతుల రాజీవ్, కొండశెట్టి కృష్ణమూర్తి, అరికల్లా తిరుపతిరావు, నర్రా రాము, సరేల నరేష్, పెద్దినేని శ్రీనివాస్, చింతాడి చిట్టిబాబు, గాడి విజయ్, ఆకుల వెంకట్, మాచినేని భాను లు హర్ష వ్యక్తం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ



❑సిపిఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్

❑సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో పలు చోట్ల రంజాన్ తోఫా పంపిణీ

**ఖమ్మం, (జనంసాక్షి) :**
ముస్లింలు అత్యంత పవిత్రంగా, అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ రంజాన్ అని, అలాంటి రంజాన్ పండుగ మతసామరస్యాన్ని పెంపొందించే విధంగా జరుపుకోవటం ఆనవాయితీ అని, ప్రత్యేకించి ఖమ్మంలో హిందూ, ముస్లిం, క్రైస్తవ అనే భేదాలు లేకుండా అన్ని పండుగలను ప్రజలందరూ ఐకమత్యతో జరుపుకుంటారని సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రత్యేకించి వామపక్ష పార్టీలు, లౌకిక పార్టీలు బలంగా ఉండటం వల్ల ఈ మతసామరస్యం సాధ్యపడుతుందని, ఇక్కడ మతోన్మాదులకు స్థానం ఉండదని ఆయన అన్నారు. మతం పేరుతో ప్రజలను విభజించి అల్లర్లు సృష్టించే కొద్ది మంది మతోన్మాదులుకి ఇక్కడ స్థానం ఉండదని అన్నారు. ఖమ్మం నగరంలో ఉన్న ఖానాపురం హవేలీ పరిధిలో ఏడో డివిజన్ లో మరియు ఖమ్మం టూ టౌన్ పరిధి లోని 52 వ డివిజన్ లో శుక్రవారం ముస్లిం సోదరీ సోదరీమణులకు సిపిఎం హవేలీ కమిటీ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా సరుకులు పంపిణీ చేయడం శుభపరిణామం అని అన్నారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఎల్లప్పుడు పేదల పక్షాన వారి సమస్యలపై పోరాడుతుంద ని అన్నారు. రంజాన్ అంటేనే త్యాగానికి, దానధర్మాలకి పెట్టింది పేరు అని ఆయన కొనియాడారు. ముస్లింలు ఐక మత్యత తో పవిత్రమైన ఈ రంజాన్ పర్వదినాన్ని సుఖసంతోషాలతో, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన కోరారు. మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత భారత దేశంలో లౌకిక వాదం పై తీవ్రమైన దాడి జరుగుతుంది అని, దిన్ని తిప్పికొట్టాలి అని తెలిపారు. ఈ సందర్భంగా 400 కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు దొంగల తిరుపతిరావు, పి రమ్య, బోడపట్ల సుదర్శన్, అమరావతి, డి వీరబాబు, సుభాష్, ఎాఐ చిన్న హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు



## ప్రజా ధనం రోడ్లపాలు . హరితహారం పేరుతో ప్రజాధనం వృధా

మొక్క నాటుట నరుకుట కొరకే జాతీయ రహదారి పై గల హెచ్ టి, ఎల్ టి విద్యుత్ లైన్ల కింద నాటిన హరితహారం మొక్కలు వృక్షాలుగా పెరిగే అవకాశం లేదు. అయినా మొక్కలు నాటడం ఎందుకు ? ఎదిగిన మొక్కలను నరకడం ఎందుకు ? హరితహారం పేరుతో నాటిన మొక్కలు వృక్షాలుగా మారింది ఎక్కడ?

పెనుబల్లి, జనంసాక్షి..

# జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలుగా బుక్కా కృష్ణవేణి నియామకం



**పెనుబల్లి మార్చి 20 ( జనంసాక్షి)**
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా శ్రీమతి బుక్కా కృష్ణవేణి నియమితులు అయ్యారు.ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గాన్ని ప్రకటిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గురువారం ఉత్తర్వులు వెల్లడించారు. నూతన కమిటీలో పదవులు దక్కిన నాయకులకు డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ అభినందనలు తెలియజేశారు. కీలకమైన డి సిసి కార్యవర్గంలో 79 మందికి అవకాశం కల్పించారు. అందులో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీఉపాధ్యక్షులుగా ఎన్నికైన వారిలో పెనుబల్లి మండలం పాత కారాయి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ మోస్ట్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వర రావు కుమార్తె కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు బుక్కా కృష్ణవేణి నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా బుక్కా కృష్ణవేణి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అధికారం ఉన్న లేకపోయినా కాంగ్రెస్ పార్టీ పై అభిమానంతో అదే పార్టీలో కొనసాగుతూ పార్టీకి, పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు సేవ చేస్తూ వస్తున్న మా కుటుంబాన్ని గుర్తించి జిల్లా పార్టీ ఉపాధ్యక్షురాలుగానన్ను నియమించి మా కుటుంబాన్ని గౌరవించినందుకు కాంగ్రెస్ పార్టీకి,అగ్రనాయకత్వానికి జీవిత కాలం రుణపడి ఉంటాము అని అన్నారు. ఈ సందర్భంగా నా నియామకానికి సహకరించి నాపై నమ్మకం ఉంచిన గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యంగా సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్రకాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ లకు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నాయకుల మార్గదర్శకత్వంలో పార్టీ కోసం పనిచేస్తానని తెలిపారు.

## ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా నల్లమోతుసునీలా సురేష్



**పెనుబల్లి, మార్చి 20( జనంసాక్షి)**
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీనూతన కార్యవర్గాన్ని నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గురువారం ఉత్తర్వులు వెల్లడించారు, కీలకమైన డిసిసి కార్యవర్గంలో 79 మందికి అవకాశం కల్పించారు, అందులో జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన వారిలో పెనుబల్లి మండలం లింగగూడెం గ్రామానికి చెందిన నల్లమోతు సునీల సురేష్ ఉన్నారు. ఈ సందర్భంగా సునీల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న మా కుటుంబానికి తగిన గుర్తింపునిస్తూ నాకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీగా అవకాశం కల్పించినదుకు పార్టీ అగ్ర నాయకత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు. నా నియామకానికి సహకరించి నాపై నమ్మకం ఉంచిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్యకు పేరుపేరునా నా ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు.

## వృద్ధురాలకు రూ.25 వేలు అప్పగింత

**మధిర, మార్చి 20 (జనంసాక్షి):**
మధిర పట్టణం ఎస్సీ కాలనీకి చెందిన దారమల్ల కనకమ్మ(70)శుక్రవారం ఉదయం పట్టణంలోని ఆకృతి వస్త్ర దుకాణం సమీపంలోని ఓ కొట్టు వద్ద టీ తాగేందుకు వెళ్లి తిరిగి వెళ్ళిపోయింది. తను వెంట తీసుకొచ్చుకున్న రూ.25వేల నగదు పోగొట్టుకుంది. ఈ విషయాన్ని గుర్తించి టీ షాపు వద్ద కు వచ్చి విచారించినప్పటికి డబ్బులు దొరకలేదు. దీంతో మధిర పట్టణ సిఐ దోమల రమేష్ కు ఫిర్యాదు చేయడంతో స్పందించిన ఆయన బ్లూకోట్ సిబ్బంది బాణావత్ కొండ, హోంగార్డ్ మధు తక్షణమే స్పందించి సిసి కెమెరా ఫుటేజ్ ల ఆధారంగా వృద్ధురాలు పోగొట్టుకున్న నగదు రోడ్డుపై పడి ఉండగా తీసుకున్న వ్యక్తిని గుర్తించి సదరు నగదును తీసుకువచ్చి పోలీస్ స్టేషన్లో వృద్ధురాలు కనకమ్మకు సీఐ దోమల రమేష్ ఎస్సై నవిత బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ కొండ హోంగార్డ్ మధు లతో కలిసి అప్పగించారు. వృద్ధురాలు పోగొట్టుకున్న నగదును తక్షణమే స్పందించి రికవరీ చేసిన కానిస్టేబుల్ లను సీఐ అభినందించారు.

# దేవాలయం అభివృద్ధి పనులు ప్రారంభం











**మధిర, మార్చి 20 (జనంసాక్షి)**
మధిర పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఆధునీకరణ అభివృద్ధి పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి. దేవాలయం అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, రాజ్యలక్ష్మి దంపతులు పూజలు మధ్య ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కొల్లా శ్రీనివాసరావు దేవాలయంలో సంప్రదాయ పద్ధతిలో నీటి కోసం బోరుని కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగింది. భక్తుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత అలంకరించింది. ఈ సందర్భంగా అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధి పనులు ప్రారంభమైనట్లు తెలియజేస్తూ, ఆర్యవైశ్యులు ముందుకు వచ్చి దేవాలయం అభివృద్ధికి ఆర్థిక సహకారం అందించాలని కోరారు. భక్తులు కమిటీ సభ్యుల సహకారంతో దేవాలయాన్ని మరింత అభివృద్ధి పరచాలని ఆయన ఆకాంక్షించారు. దేవాలయం అభివృద్ధి కార్యక్రమాలు భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించడంతో పాటు,ఆధ్యాత్మిక కేంద్రముగా మరింత ప్రాముఖ్యత పొందనున్నాయి. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా 'త్రైతశకం-48' తెలుగు యుగాది క్యాలెండర్ ఆవిష్కరించిన పగిడిమర్రి వెంకటేశం

**గుర్రంపోడు: మార్చి 20 (జనంసాక్షి)** ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి, త్రిమత ఏకైక గురువు శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో రూపొందించబడిన 'శ్రీ పరాభవ నామ సంవత్సర త్రైతశకం 48వ' తెలుగు యుగాది క్యాలెండర్లను శుక్రవారం గుర్రంపోడు మండల కేంద్రంలో ఘనంగా ఆవిష్కరించారు. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.ఓ కరుణశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలెండర్లను ఆవిష్కరించారు.

**ఆత్మజ్ఞాన సూచికగా త్రైత క్యాలెండర్:** ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ప్రబోధానంద యోగీశ్వరులు అందించిన ఈ కాలసూచిక కేవలం తేదీల పట్టిక మాత్రమే కాదని, ఇందులో ప్రతి ఒక్కరికీ అర్థమయ్యే సరళమైన భాషలో భగవద్గీత వచనాలు, ఆత్మజ్ఞాన రహస్యాలను పొందుపరిచారని తెలిపారు. క్యాలెండర్ లోని

**ప్రధాన విశేషాలు:** ఆధ్యాత్మిక సారము: ఆలయ సంప్రదాయాల్లోని అంతరార్థం, తెలుగు పండుగలు మరియు నెలల విశిష్టతను క్షుణ్ణంగా వివరించారు.

**జీవన మార్గదర్శి:** మానవ జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భగవద్గీత శ్లోకముల ద్వారా పరిష్కార మార్గాలను ఈ క్యాలెండర్ లో సూచించడం జరిగింది.

**సౌలభ్యం:** ప్రజలందరికీ అనువుగా ఉండేలా తెలుగు తిథులతో పాటు ఆంగ్ల తేదీలను కూడా సమన్వయం చేస్తూ దీనిని రూపొందించారు. అనంతరం ఈ



క్యాలెండర్లను రెవెన్యూ సిబ్బందికి మరియు స్థానిక ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి నల్గొండ జిల్లా కమిటీ అధ్యక్షుడు పగిడిమర్రి వెంకటేశం, సభ్యులు రావుల శంకర్, వెలుగు రవి మరియు ఇతర కార్యకర్తలు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## లేబర్ కోడ్‌లపై కార్మికుల గర్జన

### రద్దు చేయకపోతే బీజేపీకి పతనం తప్పదు

### పీ వై ఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ

**భూదాన్ పోచంపల్లి, మార్చి 20 (జనంసాక్షి):** కార్మికులకు తీవ్ర నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే వెనక్కి తీసుకోకపోతే బీజేపీకి పతనం తప్పదని పీ వై ఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ హెచ్చరించారు. మార్చి 23న హైదరాబాద్‌లోని లేబర్ కమిషనరేట్ ముందు నిర్వహించనున్న ధర్నాకు సంబంధించిన కరపత్రాలను భూదాన్ పోచంపల్లిలో హమాలీ కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఐఎఫ్‌టియూ జాతీయ కమిటీ పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ, లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను హరించివేస్తాయని, వేతనాల పెంపు డిమాండ్ చేసే అవకాశాన్ని తగ్గిస్తాయని తెలిపారు. 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి 12 గంటల పనిని అమలు చేయాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. సమ్మెల హక్కు, యూనియన్‌ల ఏర్పాటు స్వేచ్ఛను కూడా పరిమితం చేస్తున్నాయని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి లాభాల్లో ఉన్న వాటిని అమ్మివేయడానికే ఈ కోడ్‌లు ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఈ కోడ్‌ల వల్ల కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా, కార్పొరేట్ వర్గాలకు మాత్రమే లాభాలు చేకూరుతున్నాయని, కార్మికుల ఉనికినే ప్రమాదంలోకి నెడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తంగెళ్ల సత్తయ్య, సైదుగాని అచ్చయ్య, రావుల చెన్నయ్య, చింతల లక్ష్మయ్య, సైదుగాని ఎల్లయ్య, మైల వెంకటేశం, రావుల పోచయ్య, గుణమున్ని నరసింహ, చెక్క శీను, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక బడ్జెట్ సమావేశంను నిర్వహించిన చండూరు మున్సిపాలిటీ

**చండూరు, మార్చి 20 (జనంసాక్షి)** పురపాలక సంఘం చండూరు కార్యాలయములోని కౌన్సిల్ హాల్ నందు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అధ్యక్షతన 2026-27 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్ పై సమావేశం శుక్రవారం నాడు జరిగినది. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ.. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మునిసిపాలిటి ఆదాయం మెరుగు పర్చుతూ, పారిశుధ్యం పనులు, ప్రజల సౌకర్యాలు మరియు నీటి సమస్యలు దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ రూపొందించడం జరిగిందన్నారు. మునిసిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం మాట్లాడుతూ.. బడ్జెట్ అంచనాలు 2026-27 లో పౌరుగుసేవల ఉద్యోగుల జీతాలు, పారిశుధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం, సమీకృత సంతల అభివృద్ధి, వివిధ వార్డులలో అభివృద్ధి పనులు మరియు 10% నిధులను హరితహారం పనులకు కేటాయించడం జరిగింది. 2026-27 సం,,నికి అంచనా సాధారణ ఆదాయం రూ.2.91 కోట్లు మరియు సాధారణ వ్యయం రూ. 2.88 కోట్లుగా ప్రవేశపెట్టడమైంది.




2025-26 ఆర్థిక సం,,కు సవరించిన బడ్జెట్ మరియు 2026-27 ఆర్థిక సం,,కు బడ్జెట్ అంచనాలు పరిశీలించి కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించడమైనది. ఇట్టి కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, భుషిపాక వాసు, సామ సుజాత యాదవ రెడ్డి, జెల్ల ధనమ్మ శ్రీనివాసులు, కొండ్రెడ్డి మధు, కోడి సుష్మ వెంకన్న, కలిమికొండ పారిజాత జనార్ధన్, కటకం రమేష్, మేనేజర్ అరుణ కుమారి, సీనియర్ అకౌంటెంట్ శృతి రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అరవింద్ రెడ్డి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



కొప్పోల్ దేవాలయ కమిటీ చైర్మన్‌గా వరుసగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన అయితగోని పరమేష్ గౌడ్

**గుర్రంపోడు, మార్చి 20,(జనంసాక్షి)** నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం కొప్పోల్ గ్రామ దేవాలయ కమిటీ చైర్మన్‌గా అయితగోని పరమేష్ గౌడ్ వరుసగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామంలోని భక్తులు, పెద్దలు మరియు యువత సమక్షంలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. గత పదవీకాలంలో దేవాలయ అభివృద్ధికి పరమేష్ గౌడ్ చేసిన విశేష కృషిని గుర్తించిన గ్రామస్తులు, ఆయనపై ఉన్న నమ్మకంతో మరోసారి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, పరమేష్ గౌడ్ నాయకత్వంలో దేవాలయం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం ఉంచి రెండోసారి అవకాశం కల్పించిన గ్రామ ప్రజలకు పరమేష్ గౌడ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయానికి వచ్చే భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని, అందరి సహకారంతో ఆలయాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, కమిటీ సభ్యులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మెయిన్ రోడ్డు పై ఫ్లెక్సీలు నిషేధం

**చండూరు, మార్చి 20 (జనంసాక్షి)** మున్సిపాలిటీలోని మెయిన్ రోడ్డు డివైడర్ కు రెండువైపులా మరియు డివైడర్ మధ్యలో ఎటువంటి ఫ్లెక్సీలను పెట్టకూడదని మున్సిపాలిటీ పాలకవర్గం నిర్ణయం తీసుకుంది. మెయిన్ రోడ్డు వెంట, డివైడర్ పైన, యు టర్నింగ్ లలో, రోడ్డు మలుపులలో




ఫ్లెక్సీలు పెట్టడం వల్ల యాక్సిడెంట్లు అవుతున్నాయని మున్సిపాలిటీ పాలకవర్గానికి ప్రజలు ఫిర్యాదు చేయడం వలన మున్సిపాలిటీ పాలకవర్గం ఈ నిర్ణయం తీసుకున్నది . మెయిన్ రోడ్డు వెంట వున్న డ్రైనేజీ బయటి భాగంలో మాత్రమే ఫ్లెక్సీలు పెట్టుకోవాలని, మెయిన్ రోడ్ లో మరియు డివైడర్లలో ఎటువంటి ఫ్లెక్సీలు పెట్టరాదని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసుల, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, మున్సిపల్ కమిషనర్ ఎల్ మల్లేశం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఒకవేళ ఫ్లెక్సీలు పెట్టినట్లయితే ఫ్లెక్సీ షాప్ ల యాజమాన్యాలపై, ఫ్లెక్సీలు చేయించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి చంద్ర శేఖర్, బుషిపాక వాసు, సామ సుజాత యాదిరెడ్డి, జెల్ల ధనమ్మ శ్రీనివాస్, కొండ్రెడ్డి మధు, కోడి సుష్మా వెంకన్న, కలిమికొండ పారిజాత జనార్ధన్, కటకం రమేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే ముస్లిం మైనారిటీల అభివృద్ధి

**సూర్యాపేట (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీతోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని కాంగ్రెస్ పార్టీ చివ్వెంల మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మజీద్ లో రంజాన్ పండుగ సందర్భంగా తన స్వంత ఖర్చులతో మహిళలకు రంజాన్ తోఫాను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి ఎన్నో పథకాలను ప్రవేశపెడుతుందని అన్నారు. ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య సూచనలతో ముస్లిం సోదరులకు తోఫాను అందజేసినట్లు తెలిపారు. ముస్లిం సోదరులందరూ కాంగ్రెస్ పార్టీకి అన్నివేళలా అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు జాఫర్, నాయకులు సంధ్యాల సోమిరెడ్డి, కొణతం అప్పిరెడ్డి, నాగు నాయక్, వెన్న మధుకర్ రెడ్డి, వేముల చిన్న, కందుల నర్సిరెడ్డి, గొప్పని అనిల్, గుద్దు జానీ, పటాన్ రంజాన్, ఎండి చాంద్, ఎస్ కె సుభాని, జానీ పాషా, మునీర్, దావత్ పాషా, యుసుఫ్ తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

### బిజెపి రాష్ట్ర నాయకులు సిహెచ్. శ్రీనివాస్

**రామన్నపేట, మార్చి 20 (జనంసాక్షి):** ముస్లింల పవిత్ర పండుగ రంజాన్ ను పురస్కరించుకొని ముస్లిం సోదర, సోదరీ మణులకు, ముస్లిం కుటుంబాలకు బిజెపి రాష్ట్ర నాయకులు చిన్నపాక శ్రీనివాస్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం రంజాన్ పండుగ నేపథ్యంలో ఈ మేరకు ఆయన శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూఅల్లాహ్ కరుణ ప్రతి ఒక్కరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తూ రంజాన్



ముబారక్ తెలిపారు. నియమ నిబంధనలతో ముస్లిం సోదరులు చేసిన రంజాన్ ఉపవాస దీక్షలు వారికి, వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్య, ఐశ్వర్యాలను ప్రసాదించాలని అల్లాహ్ ను తాను సైతం ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం పట్ల హర్షం

**సూర్యాపేట(జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం పట్ల తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ అసోసియేషన్ 475 నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తామనడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ మొదటి,రెండవ సంవత్సరం విద్యార్థులు సుమారు రెండు లక్షల మందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరనుందని తెలిపారు. ఈ పథకం పేద,మధ్యతరగతి విద్యార్థులకు ప్రధానంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పథకం వలన ప్రభుత్వ ఇంటర్ కళాశాలల్లో అడ్మిషన్లు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.తద్వారా ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు పూర్వవైభవం సంతరించుకోనుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో టీజీజీఎల్ఏ 475 రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్ చాం గుండ్ల కృష్ణ, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుణగంటి వెంకటేశ్వర్లు, జి.శ్రీనివాస్, నాయకులు సిహెచ్.వెంకన్న, నరేందర్, రమేష్, ప్రసాద్, దశరథ తదితరులున్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా హాలియాలో మెగా ఆరోగ్య శిబిరం



**హాలియా, మార్చి 20 జనంసాక్షి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం మెగా ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రజలు భారీగా పాల్గొని వైద్య సేవలు పొందారు. శిబిరానికి వచ్చిన రోగుల వివరాలు ఇలా ఉన్నాయి.. సాధారణ వైద్యం విభాగంలో 63 మంది, మహిళా వైద్యం విభాగంలో 45 మంది, ఎముకల వైద్యం విభాగంలో 38 మంది, చిన్నారుల వైద్యం విభాగంలో 32 మంది, దంత వైద్యం విభాగంలో 29 మంది, కంటి వైద్యం విభాగంలో 45 మంది పరీక్షలు చేయించుకున్నారు. మొత్తం 252 మందికి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు గౌనిరాజా రమేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వి. రామకృష్ణ, మహిళా వైద్య నిపుణురాలు డాక్టర్ సుచరిత, సాధారణ వైద్య నిపుణుడు డాక్టర్ వి. భరత్ సింగ్, కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ శ్రీనీత, చిన్నారుల వైద్య నిపుణురాలు డాక్టర్ హైందవి, దంత వైద్య నిపుణురాలు డాక్టర్ లావణ్య, లైన్స్ క్లబ్ ప్రతినిధి నులక వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్రం సిబ్బంది, పర్యవేక్షకుడు పి. వెంకటేశ్వర్లు, ఆరోగ్య సహాయకులు సైదులు, జావీద్, సిబ్బంది నర్సు కనకదుర్గ, మధ్యస్థ ఆరోగ్య సేవాదారులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

## శ్రీ కోదండ రామస్వామి జాతర బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి



**కొండమల్లేపల్లి, మార్చి 20 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కోదండ రామస్వామి జాతర బ్రహ్మోత్సవాలు, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి త్రియాహ్నిక బ్రహ్మోత్సవ గోడ పత్రిక, కర పత్రికలను దేవాలయ కమిటీ చైర్మన్ నాయిని మాధవరెడ్డి, నీలా లక్ష్మయ్య, మైలా బుచ్చిరెడ్డి, ఆలయ పాలకవర్గ సమక్షంలో శుక్రవారం శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో ఆవిష్కరణలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర దేవాలయ రామాలయం కమిటీ ఆధ్వర్యంలో మార్చి 26 నుంచి 28 వరకు మూడురోజుల నిర్వహిస్తున్న ఆలయ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు. మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి జాతర తేది ఈ నెల 26 గురువారం సుప్రభాత సేవ, అభిషేకం, అలంకరణ, నిత్యపూజలు, గణపతి హోమం, నవగ్రహ హోమం, దిక్పాలక హోమం, సర్వదేవతా హోమములు, రుద్ర హోమం, వాస్తు హోమం, పూర్ణాహుతి, తీర్థప్రసాద వితరణ, సాయంత్రం నుండి ప్రదోష పూజ, భజన సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. మార్చి 27 శుక్రవారం నిత్యపూజలు అలంకరణ, హన్మదాభిషేకం, ఆకు పూజ. మ. గం.12:15 శ్రీ సీతారామ కళ్యాణం, తలంబ్రాలు, తీర్థప్రసాద వితరణ, మహాఅన్నదానం రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. మార్చి 28 శనివారం ఉదయం నిత్యపూజలు, పాత ఊళ్ళో ఆంజనేయ స్వామికి అభిషేకం, రథబలి ప్రదానం, ఉదయం 6:05 ని.లకు రథోత్సవం (తేరు) గ్రామ పుర వీధులలో ఊరేగింపు జరుపబడునన్నారు. మూడు రోజుల పాటు శ్రీ కోదండరామ స్వామి జాతర అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారులు పాలా గణపతి శర్మ, పాలా సదాశివ శర్మ, నాయిని సుభాష్ రెడ్డి, ఉట్కూరి వేమన్ రెడ్డి, నాయిని ప్రభాకర్ రెడ్డి, దాచేపల్లి నరేందర్, ఆకుతోట లక్ష్మీనారాయణ, చందా ధనుంజయ, బొడిగె సంభాశివ గౌడ్, గంట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## గాయపడిన వ్యక్తికి బుసిరెడ్డి ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**హైదరాబాద్, మార్చి 20 జనంసాక్షి:** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం కొరివేడిగూడెం గ్రామానికి చెందిన శీతా రాములు ఇటీవల గ్రానైట్ రాళ్లతో ట్రాక్టర్లో వెళ్తుండగా దారి మధ్యలో ట్రాక్టర్ ఒరిగి కిందపడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో ఆయన కాలు విరగడంతో హైదరాబాద్లోని హయత్నగర్ ప్రాంతంలోని సన్రైజ్ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స విభాగంలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండు రంగారెడ్డి ఆసుపత్రికి వెళ్లి శీతా రాములు భార్య శీతా వెంకటమ్మను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. చామల జయంత్ రెడ్డి ద్వారా ఈ విషయం తెలిసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడా సైదిరెడ్డి, ఇస్రం నగేష్, శీతా నాగరాజు, శీతా వెంకటయ్య, సైదమ్మతో పాటు బుసిరెడ్డి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ముగ్గురిపై కేసు నమోదు
## హాలియా ఎస్సై సాయి ప్రశాంత్



**హాలియా, మార్చి 20 జనం సాక్షి:** హాలియా పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సీ కాలనీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం సాధారణ గస్తీ నిర్వహిస్తున్న సమయంలో కాంప చెట్ల వద్ద కొంతమంది అనుమానాస్పదంగా గుమికూడి ఉండటం గమనించిన పోలీసులు అక్కడికి వెళ్లి తనిఖీ చేశారు. అక్కడ డబ్బుల కోసం అందర్-బహార్ పేకాట ఆడుతున్నట్లు గుర్తించారు. పోలీసులను గమనించగానే ముగ్గురు వ్యక్తులు అక్కడి నుంచి పారిపోయారు. మిగిలిన ముగ్గురిని సంఘటనా స్థలంలో అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 52 పేకాట కార్డులు, రూ. 2,760 నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్నవారు పొట్టేపాక యేసు (27), ఆదిమల్ల రమేష్ (35), షేక్ జాఫర్ (30)గా గుర్తించారు. పొట్టేపాక సైదులు, కందుల మహేష్, శీను పారిపోయారని ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై సాయి ప్రశాంత్ తెలిపారు. ప్రజలు అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.

## విబి - జి రామ్ జి చట్టాన్ని రద్దు చేసి, పాత చట్టాన్ని కొనసాగించాలి

- ఉపాధి కార్మికులు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి
- చేసిన పనికి కార్మికులకు పే స్లిప్ లు ఇవ్వాలి, పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా



**భువనగిరి రూరల్, మార్చి 20 (జనంసాక్షి)**
మోదీ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులు, పేదల పొట్ట గొట్టడానికి తీసుకువచ్చిన విబి - జి రామ్ జి చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఇప్పటికైనా ఉపాధి హామీ కార్మికులు పనిచేసిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కోరినారు. భువనగిరి మండల పరిధిలోని తాజ్ పూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికుల పని ప్రదేశాన్ని జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్యతో కలిసి సందర్శించడం జరిగింది. అనంతరం వారి సమస్యలను తెలుసుకున్న తర్వాత వారిని ఉద్దేశించి నర్సింహ మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి గ్రామీణ పేదలకు, వ్యవసాయ కార్మికులకు రెండు పూటల బువ్వ పెడుతు, ఆర్థికంగా ఉపయోగపడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయడానికి కుట్రలు చేస్తుందని విమర్శించారు. అధికారం చేపట్టిన ఈ 11 సంవత్సరాల నుండి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కొత్త కొత్త జీవోలు తీసుకొచ్చి ఉపాధి హామీ కార్మికులను అనేక ఇబ్బందులు పెట్టారని అన్నారు. పని ప్రదేశాల్లో తాగడానికి నీళ్లు ఇవ్వకుండా, నిలవ నీడ లేకుండా, వారం వారం చేసిన పనికి డబ్బులు చెల్లించకుండా, పనిచేస్తున్నప్పుడు ఫోటోలు దిగి పెట్టాలని వేధించారని వేధిస్తున్నారని అన్నారు. ఇప్పుడేమో అసలు ఉపాధి హామీ చట్టం లేకుండా జి రామ్ జి చట్టం తెచ్చి ఉపాధి హామీ కార్మికుల హక్కులను కూడా కాలరాసారని అన్నారు. 100% నిధులనుండి కేంద్రం తప్పుకొని రాష్ట్రా ప్రభుత్వాలు కూడా 40 శాతం నిధులు ఖర్చు చేయాలని పేరుతో ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నారని ఈ కుట్రలను కార్మికులు ఐక్యంగా తిప్పికొట్టాలని నర్సింహ పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, చీమలకొండూరు సర్పంచ్ పల్లెర్ల అంజయ్య మాట్లాడుతూ నాలుగు నెలలకు పైగా కార్మికులకు చేసిన పనికి డబ్బులు చెల్లించకపోతే కుటుంబాలు ఏ విధంగా గడుస్తాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జాబు కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వము ఎందుకు నూతన జాబు కార్డులు ఇవ్వడం లేదని అన్నారు. అనేకమంది పని లేక జాబ్ కార్డు లేక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలని, నూతన జాబ్ కార్డులు ఇవ్వాలని, జి రామ్ జి చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయకుండా పాత చట్టాన్ని అమలు చేసే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రామస్వామి, ఉపాధి కూలీలు బోమ్మారపు లావణ్య, శిరిష , లక్ష్మి, స్వాతి, సంగీత, ధనలక్ష్మి, క్రిష్ణ, రాంపల్లి శ్రీలత, లావణ్య,మమత, పల్లెపాటి శోభారాణి, లక్ష్మి, ర్యాకల లావణ్య, వరిగంటి రమాదేవి, లక్ష్మి, లావణ్య, గుండ్లపల్లి జ్యోతి, బీటుకూరు నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో అన్ని వర్గాల ప్రజలను దోకా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## ○మాజీ జెడ్పిటిసి, హుజూర్ నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు కొప్పుల సైదిరెడ్డి



**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల మేనిఫెస్టో లో ప్రస్తావించిన ఆరు గ్యారెంటీలను, 420 హామీలను, 13 డిక్లరేషన్లను విస్మరించి శాసనసభలో ఆర్థికమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ మాయ మాటలతో అంకెల గారడితో తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేసేలా ఉందని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ఎద్దేవా చేశారు. హుజూర్ నగర్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో మూడున్నర లక్షల కోట్లు అప్పుచేసి కొత్తగా ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుగానీ కట్టింది లేదని, పాత ప్రాజెక్టులను పూర్తి చేసింది లేదని అయినా ప్రజలపై అప్పుల భారాన్ని ఈ ప్రభుత్వం మోపిందన్నారు. నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ రంగానికి కేటాయించిన కేటాయింపులలో రైతులకు ప్రకృతి వైపరీత్యాల జరిగే పంట నష్టం గురించి గాని కౌలు రైతుల గురించి గాని సంపూర్ణ రుణమాఫీ గురించి గాని రైతు భరోసా పెంపు గురించి గాని ఎటువంటి ప్రస్తావన లేకపోవడం చాలా దుర్మార్గమన్నారు. బడ్జెట్లో విద్యకు అరకోర నిధులు మాత్రమే కేటాయింపు చేశారని, నిరుద్యోగ భృతి గాని, నిరుద్యోగుల జాబ్ క్యాలెండర్ గురించి గానీ ఎటువంటి నిధులు కేటాయింపు చేయకపోవడంతో విద్యార్థి యువతను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది అన్నారు. గత బడ్జెట్లో రాజీవ్ యువ వికాసం పేరుతో 6000 కోట్ల నిధులు కేటాయించి ఎటువంటి ఖర్చు చేయకుండా తిరిగి ఈ బడ్జెట్ లో కూడా రాజీవ్ యువ వికాసానికి 6000 కేటాయించటం యువతను మోసం చేయడమే అన్నారు. ఎస్సీ బీసీ సబ్ ప్లాన్ కు నిధులు కేటాయించక పోవడం ఆ వర్గాలను వంచించటమే అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద గత బడ్జెట్లో కేటాయించిన 24 వేల కోట్ల నిధులను ఖర్చు చేయకుండా మహిళలకు తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయింపుతో పాటు వారి సంక్షేమం గురించి బడ్జెట్లో ఎటువంటి ప్రస్తావన చేయక పోవడం, ఆటో కార్మికులను, మహిళలను ఆసరా పెన్షన్ దారులను, దివ్యాంగులను, ఉద్యోగులను, రిటైర్డ్ ఉద్యోగులను ఓట్లు వేసిన అన్ని వర్గాల ప్రజలను నిరాశపరిచి వారిని డోకా చేసేలా రేవంత్ సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి రెండు జోడు గుర్రాలలా ప్రయాణించి రాష్ట్ర వృద్ధి రేటు12.5 శాతం చేరితే నేడు 10.7% పడిపోయింది అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి కుంటుపడి అది తిరోగమన వైపు పయనిస్తుందన్నారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో మూడు లక్షల 80 వేల కోట్ల అప్పు చేసి అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులు మెడికల్ కళాశాలలు, గురుకుల పాఠశాలలు, కళాశాలలు వ్యవసాయానికి 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతు బీమా, ఆసరా పెన్షన్లు, నూతన కలెక్టరేట్లు ఎస్పీ ఆఫీసులు తోపాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి దేశంలో తెలంగాణను సంక్షేమ అభివృద్ధి రాష్ట్రంగా అగ్ర భాగాన నిలిపితే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తమ అసమర్థ పాలనతో రెండున్నర సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అందా పాతాళానికి తీసుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబీ, సర్పంచులు గోలి శ్రీనివాస్, అద్దంకి సైదేశ్వర రావు, మాజీ సర్పంచులు గల్లా సైదులు, ఎస్కే అలీ, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ కాసవరపు వెంగళరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు కట్ట సతీష్, మల్లేపల్లి నరసింహారావు, ఎండి ముజీబ్, కడియాల రమేష్, ఇబ్రహీం, గండు సైదులు, గల్లా వెంకట్, తోట నరసింహారావు తదితరులు ఉన్నారు.



# రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు

**పెన్ పహాడ్, మార్చి 20(జనం సాక్షి) :**
మానవత్వానికి మతం లేదని, ఐకమత్యమే గ్రామ సౌభాగ్యమని చాటిచెబుతూ మండల పరిధిలోని గాజు మల్కాపురం గ్రామంలో గురువారం ముస్లిం సోదరులకు స్థానిక మజీద్ లో ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ పవిత్ర రంజాన్ మాసంలో సోదరభావాన్ని చాటుతూ గ్రామ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ఈ విందుకు ఆర్థిక సహకారాన్ని అందించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. గ్రామ సర్పంచ్ వెంకట్ రామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ బండి రామకృష్ణారెడ్డి , ఉప్పుల రామ్ రెడ్డి తమ వంతు బాధ్యతగా తలో 10,000 రూపాయల చొప్పున విరాళం అందజేసి ఈ కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. వారితో పాటు ఉప సర్పంచ్ సొంటి ఆంజనేయులు 5,000 రూపాయలు, వార్డు సభ్యులు దేవి రెడ్డి సునంద రాంరెడ్డి, బండి వినీత చేన్న కృష్ణారెడ్డి 5,000 రూపాయల ఆర్థిక సహాయాన్నీ అందించారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి జరుపుకున్న ఈ ఇఫ్తార్ విందు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపడమే కాకుండా, సమాజంలో శాంతి, సౌభాతృత్వానికి నిలువుటద్దంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దాతలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఇలాంటి కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి, తోడ్పడతాయని అన్నారు. ఈ ఇఫ్తార్ విందుకు ముస్లిం సోదరులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# కాంగ్రెస్ హామీల అమలులో వైఫల్యం

## కలెక్టరేట్ ముందు బీజేపీ ఆందోళన

**భువనగిరి టౌన్, మార్చి 20 (జనం సాక్షి)**



కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ భారతీయ జనతా పార్టీ నేతలు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిర్వహించిన ఈ ధర్నాకు జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న గొంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చినా వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, నిరుద్యోగ భృతి, వితంతు, వృద్ధాప్య, వికలాంగుల పింఛన్ల పెంపు, రైతు భరోసా, యువతకు జాబ్ క్యాలెండర్, మహిళలకు ఆర్థిక సాయం, దళితులకు భూమి వంటి కీలక హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని, సమస్యల పరిష్కారం కోసం పార్టీ తరఫున ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జాయినపల్లి శ్యాంసుందర్ రెడ్డి, పట్నం శ్రీనివాస్, వేముల నరేష్, గూడూరు నరోత్తం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొప్పుల యాదిరెడ్డి, చంద మహేందర్ గుప్తా, కాదూరి అచ్చయ్య,జిల్లా కోశాధికారి సోమ నర్సయ్య, జిల్లా కార్యదర్శులు తడిసిన మల్లారెడ్డి, కామిటికారి కృష్ణ లక్ష్మీనారాయణ, మేడి కోటేష్, మోర్చా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి, పట్నం కపిల్, కస్తూరి మాధురి, మీడియా కన్వీనర్ ఆకుతోట రామకృష్ణ, ఏలె చంద్రశేఖర్, పాదరాజు ఉమా శంకర్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్, కారుపాటి రాజు, బండారు లోకేష్, ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి పశువుల సంత బహిరంగ వేలం పాట ప్రకటన

**కొండమల్లేపల్లి, మార్చి 20 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి మేజర్ గ్రామ పంచాయతీ పశువుల సంత వేలం పాటను మార్చి 25వ తేది బుధవారం రోజున ఉదయం 11 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అధికారుల సమక్షంలో నిర్వహించబడుతుందని ఇంచార్జీ ఎంపిడిఓ సుధీర్ కుమార్, పంచాయతీ కార్యదర్శి పానుగోతు డాకు నాయక్ సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డిలు శుక్రవారం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పశువుల సంత వేలం పాటు ఒక సంవత్సరం కాల వ్యవధి వరకు అనగా ఏప్రిల్ 01 2026 నుండి మార్చి 31-2027 వరకు మాత్రమే కౌలుహక్కు ఇచ్చుటకు నిర్ణయం తీసుకున్నామన్నారు. వేలం పాటలో పాల్గొనదలిచిన వారు 24వ తేది సాయంత్రం 5 గంటలలోపు రూ. 10లక్షల డిడిని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇవ్వాలని అన్నారు. వేలం పాట దక్కించుకున్న వ్యక్తి నాలుగవ వంతు డబ్బులను ఏడురోజుల లోగా గ్రామ పంచాయతీలో చెల్లించాలని అన్నారు. మిగిలిన డబ్బులను 9 నెలలకు సరిపడు అడ్వాన్స్ చెక్కులను పంచాయతీ కార్యదర్శి పేరుమీద ఇవ్వాలని అన్నారు. సంతలో గ్రామ పంచాయతీ నిర్ణయించిన ఫీజుల ప్రకారం మాత్రమే గుత్తేదారు వ్యాపారుల వద్ద వసూలు చేయాలని అన్నారు. వేలం పాటలో తుది నిర్ణయం వేలం పాట అధికారికి మాత్రమే ఉంటుందని అన్నారు. వేలం పాటలో సెల్ ఫోన్ లలో అనుమతించబడవని ముందస్తుగా గ్రామ పంచాయతీ కార్యదర్శి జారీ చేసిన పాసులు ఉన్న మాత్రమే అనుమతి ఇస్తారని తెలియజేశారు. వేలంలో పాల్గొనదలచినవారు గ్రామపంచాయతీకి



ఎలాంటి బకాయలు, బాకీలు వారి పేర గాని, వారి కుటుంబీకుల పెరగని ఉండరాదు అన్నారు. పశువుల సంత వేలంలో పాల్గొనదలచిన వారు తాసిల్దారు ధ్రువపరిచిన ఐదు లక్షల విలువగల సాల్వెన్స్ సర్టిఫికెట్ ఒరిజినల్ కలిగి ఉండవలెను లేదా గ్రామ పంచాయతీ నుండి ఇంటి విలువ ధ్రువపత్రం ఒరిజినల్ కలిగి ఉండవలెను. వేలంలో పాల్గొను వారు మార్చి 24 సాయంత్రం 5 గంటల లోపు పశువుల సంతకు 10 లక్షలు డిడి డిమాండ్ డ్రాప్ తీసి గ్రామపంచాయతీలు దాఖలు చేయవలెను అన్నారు. రహదారి బుక్కులు గ్రామ పంచాయతీచే సరఫరా చేయబడునన్నారు. తగిన రుసుమును చెల్లించి పొందవలెనన్నారు. గ్రామపంచాయతీ నుండి పొందిన రహదారి బుక్కులు ఉపయోగించవలెనని ఎట్టి పరిస్థితుల్లో పైన ఇతర రహదారి బుక్కులు వాడరాదు. అలా వాడినచో వేలం దారునిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొనబడునని అన్నారు. ఇలాంటి ప్రశ్నోత్తరములకు వీలు లేదు అన్నారు. సంతలో వసూలు చేయు ఫీజులు వాటి యొక్క వివరములు పశువులను అమ్మిన దానిపై నూటికి ఐదు రూపాయలు చొప్పున మేక గొర్రె గుర్రం గాడిద తదితరములకు ఒక్కింటికి 150 రూపాయల చొప్పున వసూలు చేయుటకు నిర్ణయించబడినది. సంతలో దొంగ పశువుల అమ్మకాల గురించి వచ్చినచో గుత్తేదారుడే బాధ్యుడగును. వేలం పాటలో తుది నిర్ణయం వేలంపాట అధికారిదే నిర్ణయం అని అన్నారు. మిగిలిన పూర్తి సమాచారం కొరకు కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. పశువుల సంత వేలం పాట ప్రకటన విడుదల చేసిన వారిలో ఉప సర్పంచ్ కొడిదల పద్మ వెంకటయ్య, గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.